www.akshratimes.com
తెలుగు దినపత్రిక
అక్షర టైమ్స్
మా అక్షరం ప్రజల పక్షం
ఆనంతపురము జిల్లా /శ్రీ సత్యసాయి జిల్లా

# (SIR) సర్ ఓటర్ అప్లికేషన్స్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న

– ఎక్స్ జిల్లా మైనారిటీ అధ్యక్షుడు గుజిరి కాజా




**గుంతకల్,జూన్20.అక్షర టైమ్స్:** ప్రతినిధి గుమ్మనూరు హరి గుంతకల్ పట్టణం నందు 22 వ వార్డ్ నందు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మరియు గుమ్మనూరు నారాయణస్వామి ఆదేశాల మేరకు 22 వ వార్డ్లో 59 మరియు 60 పోలింగ్ బూత్లో నందు(ూ×= ) ప్రోగ్రాంలో పాల్గొని ప్రసంగించారు.బాగంగా ఈదురు (దీూూ) సాయి కృపా / వర లక్ష్మి ఇంటిటా మరియు కోన్ని సెంట్రల్ ఓటర్లు ఫోరంలు 6/7/8 వార్డులోని ప్రజలకు ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో 22 వ వార్డ్ ఇంచార్జ్ ఎక్స్ కౌన్సిలర్, గుంతకల్ పట్టణ ఉపాధ్యక్షురాలు గుత్తి యాస్మిన్, (దీూూ) షైక్ సైఫుల్లా,బోయ సురేష్ , ఎక్స్ జిల్లా మైనారిటీ ఆధ్యక్షులు గుజిరి మహమ్మద్ ఖాజా , కె వలి భాష , వి.రహంతుల్లా,అజీమ్ ,సోహైల్ , జాకీర్ ,నబీ,మరియు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు




**రాయదుర్గం,జూన్20.అక్షర టైమ్స్:** చంద్రబాబు నాయకత్వంలోని కూటమి పాలనలో రైతులకు అందుతున్నంత ఆర్థిక సాయం ఇప్పటి వరకు ఏ ప్రభుత్వం ఇవ్వలేదని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. రాయదుర్గం నియోజకవర్గ పరిధిలోని కెంచానపల్లిలో శనివారం నిర్వహించిన అన్నదాత సుఖీభవ -- పీఎం కిసాన్ పథకం కింద రైతులకు ఆర్థిక సహాయం పంపిణీ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ... రాష్ట్రంలో రైతుల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రభుత్వం విస్తృతంగా పనిచేస్తోందన్నారు. ఒక్క రాయదుర్గం నియోజకవర్గంలోనే ఇప్పటి వరకు 42 వేల మంది రైతులకు అన్నదాత సుఖీభవ ద్వారా రూ.91.75 కోట్లు అందించామని, తాజాగా మరో రూ.28.8 కోట్లు విడుదల చేసినట్లు తెలిపారు.ఇవే కాకుండా డ్రిప్ ఇరిగేషన్ సబ్సిడీల కింద రూ.40 కోట్లు, వ్యవసాయ అనుబంధ సంస్థల ద్వారా సబ్సిడీల రూపంలో మరో రూ.30 కోట్లు రైతులకు అందాయని చెప్పారు. మొత్తంగా నియోజకవర్గ రైతులకు సుమారు రూ.200 కోట్ల మేర ప్రభుత్వ సహాయం చేరిందని వెల్లడించారు. ప్రస్తుతం ప్రభుత్వం ఆర్థిక ఒత్తిడులు ఎదుర్కొంటున్నప్పటికీ రైతుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని వివిధ రూపాల్లో ఇంత పెద్ద ఎత్తున ఆర్థిక చేయూత అందిస్తోందన్నారు. రైతు సంక్షేమంతో పాటు పేదల కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరిస్తూ... దీపం పథకం కింద ప్రతి పేద కుటుంబానికి ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు, స్త్రీశక్తి పథకం ద్వారా మహిళలు, బాలికలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, తల్లికి వందనం పథకం కింద చదువుకుంటున్న ప్రతి విద్యార్థికి ఏడాదికి రూ.15 వేల ఆర్థిక సహాయం అందిస్తున్నామని తెలిపారు. కూటమి ప్రభుత్వం రెండేళ్లలో సాధించిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించేందుకు "ఇంటింటికి వెళ్ళే"కార్యక్రమాన్ని ఈ నెల 25వ తేదీ నుంచి ప్రారంభిస్తున్నామన్నారు. ఈ ఏడాది ఎల్ నినో ప్రభావంతో తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశాలు ఉన్నాయని నిపుణులు హెచ్చరిస్తున్నారన్నారు. రైతులు ముందస్తు జాగ్రత్తగా తక్కువ ఖర్చు, నీటితో సాగయ్యే కంది, ఆముదం, కొర్ర, జొన్న, ఉలవ వంటి పంటలను ఎంపిక చేసుకోవాలని సూచించారు. అధిక నీరు, అధిక పెట్టుబడి అవసరమయ్యే పంటల జోలికి వెళ్లకపోవడం మంచిదని గుర్తు చేశారు. ప్రజలకు మంచి పాలన అందిస్తున్న చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వానికి ప్రజల ఆశీర్వాదం కొనసాగాలని కోరారు. కనీసం 15 ఏళ్ల పాటు ఆయన రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా కొనసాగే అవకాశం కల్పిస్తూ నిండు మనసుతో ఆశీర్వదించాలని ఎమ్మెల్యే కాలవ విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కురుబ హనుమంతు,మార్కెట్ యార్డ్ ఛైర్మన్ యు.హనుమంత రెడ్డి,వైస్ ఛైర్మన్ ధానవేంద్ర, పోట్ల రవి, ఎర్రిస్వామి, సిద్ధప్ప, కాటా వెంకటేశులు,మురళి,తిమ్మారెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# విలువలతో కూడిన విద్యతోనే ఆదర్శ సమాజ నిర్మాణం సాధ్యం: ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు




**రాయదుర్గం,జూన్20.అక్షర టైమ్స్:** సమాజం పట్ల బాధ్యత, విలువలు, సామాజిక చైతన్యంతో కూడిన సంపూర్ణమైన విద్యను విద్యార్థులకు అందించినప్పుడే ఆదర్శవంతమైన సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. గుమ్మగట్ట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో లెనిన్ బాబు సారధ్యంలో చేపడుతున్న "విలువల బడులు" కార్యక్రమాన్ని శనివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ... ఒక విద్యార్థిని కేవలం చదువులోనే కాదు, సమాజానికి ఉపయోగపడే మంచి పౌరుడిగా తీర్చిదిద్దడమే విద్య యొక్క అసలు లక్ష్యమన్నారు. అలాంటి విద్యార్థులు తయారైతేనే భవిష్యత్ తరాలకు మంచి సమాజాన్ని అందించే అవకాశం కలుగుతుందన్నారు. విద్యార్థులకు ఒత్తిడిలేని విద్యతో పాటు పర్యావరణం పై అవగాహన, నైతిక విలువలు పెంపొందించేలా లెనిన్ బాబు ఇదివరకే అనేక కార్యక్రమాలు ద్వారా అవగాహన కల్పిస్తున్నారన్నారు. తనకున్న విజ్ఞానాన్ని, సమాజానికి ఉపయోగపడాలనే సంకల్పంతో నిత్యం తపన పడుతున్న ఆయన సేవలు ఆదర్శనీయమన్నారు. అనేక సామాజిక కార్యక్రమాల ద్వారా సమాజ శ్రేయస్సు, అభివృద్ధికి ఆయన పాటుపడుతున్నారన్నారు. మెరుగైన సమాజ నిర్మాణానికి కృషి చేస్తున్న లెనిన్ బాబుకు తమవంతు సంపూర్ణ సహకారం అందిస్తామని తెలిపారు. ముఖ్యంగా విద్యార్థులను విలువలు కలిగిన వ్యక్తులుగా తీర్చిదిద్ది సమాజానికి అందించ గలిగితే అంతకంటే గొప్ప ఆస్తి మరొకటి ఉండదన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో, లక్ష్యసాధనతో చదువుకుంటేనే జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకుని ప్రయోజకులవుతారని పేర్కొన్నారు. చదువుతో పాటు సమాజం పట్ల గౌరవం, బాధ్యత, సేవాభావం కూడా అలవర్చుకోవాలని సూచించారు. మంచి వ్యక్తిత్వంతో ఎదిగి దేశాభివృద్ధికి తోడ్పడాలని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కాలవ సన్నన్న, మాజీ కన్వీనర్ గిరిమల్లప్ప,సదాశివ,మాజీ సర్పంచ్ నాగరాజు, చిన్ని కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# వేదఘోషలు.. చండీ హోమ జ్వాలలు.. భక్తి పారవశ్యం..

– భక్తజన సందోహం మధ్య వైభవంగా శ్రీశ్రీ సత్యమ్మ తల్లి ప్రధమ మహోత్సవం

– ఆధ్యాత్మిక వెలుగులతో విరాజిల్లిన సిరిగారిపల్లి..

– సత్యమ్మ తల్లి మహోత్సవానికి పోటెత్తిన భక్తులు




**ముదిగుబ్బ,జూన్20.అక్షర టైమ్స్:** మండలంలోని మల్లేపల్లి పంచాయతీ పరిధిలోని సిరిగారిపల్లి గ్రామంలో శ్రీశ్రీ సత్యమ్మ తల్లి ప్రధమ మహోత్సవం శనివారం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామమంతా ఆధ్యాత్మిక శోభను సంతరించుకోగా, ఉదయం నుంచే ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. పరిసర గ్రామాలతో పాటు దూర ప్రాంతాల నుంచి కూడా పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.మహోత్సవంలో నిర్వహించిన చండీ హోమం ప్రత్యేక ఆకర్షణగా నిలిచి భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. శక్తి స్వరూపిణి అయిన అమ్మవారికి అత్యంత ప్రీతికరమైన ఈ మహా క్రతువును వేద పండితులు వేద మంత్రోచ్ఛారణల నడుమ శాస్త్రోక్తంగా నిర్వహించారు. హోమగుండం నుంచి ఎగిసిన అగ్నిజ్వాలలు, మారుమోగిన వేదఘోషలు, పండితుల మంత్రపఠనాలు ఆలయ ప్రాంగణాన్ని భక్తిమయంగా మార్చాయి. చండీ హోమం ద్వారా గ్రామానికి శాంతి, సుభిక్షం, ప్రజలకు ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం కలగాలని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. హోమ కార్యక్రమం జరుగుతున్నంతసేపు భక్తులు భక్తి శ్రద్ధలతో పాల్గొని అమ్మవారి కటాక్షం కోసం మొక్కులు చెల్లించుకున్నారు.చండీ హోమంతో పాటు మహా గణపతి హోమం, నవగ్రహ హోమం, రుద్ర స్వాహాకార హోమం, దుర్గ హోమం తదితర విశిష్ట వైదిక క్రతువులు ఘనంగా నిర్వహించారు. గ్రామాభివృద్ధి, ప్రజల సుఖశాంతులు, పాడిపంటల సిరిసంపదలు, లోకకల్యాణం కోసం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మహా పూర్ణాహుతి కార్యక్రమం భక్తుల జయజయధ్వానాల మధ్య వైభవంగా సాగింది. ఆ సమయంలో ఆలయ ప్రాంగణమంతా భక్తి పారవశ్యంతో నిండిపోయింది.తదుపరి మహా కుంభాభిషేకం, మహా మంగళహారతి కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ప్రత్యేక పుష్పాలతో అలంకరించిన అమ్మవారి దర్శనం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. మంగళవాయిద్యాలు, హారతుల వెలుగులు, భక్తుల నామస్మరణలతో ఆలయ పరిసరాలు ఆధ్యాత్మిక కాంతులతో మెరిసిపోయాయి. అమ్మవారి దర్శనం కోసం భక్తులు బారులు తీరగా, ఆలయ ప్రాంగణంలో భక్తి భావం వెల్లివిరిసింది.పూజా కార్యక్రమాలను వేద బ్రహ్మశ్రీ వట్టిపల్లి నరసయ్య శాస్త్రిగారి కుమారుడు వేద బ్రహ్మశ్రీ అరుణ్ శాస్త్రి ఆధ్వర్యంలో నిర్వహించారు. మహోత్సవం విజయవంతం కావడానికి అమ్మవారి పూజారులు, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు సమిష్టిగా కృషి చేశారు. మహోత్సవానికి హాజరైన భక్తులకు తీర్థప్రసాదాలతో పాటు ప్రత్యేక అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. వందలాది మంది భక్తులు అన్నదానంలో పాల్గొని ప్రసాదాన్ని స్వీకరించారు.కాగా ఆదివారం నిర్వహించనున్న శ్రీశ్రీ సత్యమ్మ తల్లి బోనాల మహోత్సవానికి కూడా విస్తృత ఏర్పాట్లు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. అమ్మవారి అనుగ్రహంతో మహోత్సవం విజయవంతంగా సాగిందని, భక్తుల విశేష స్పందన ఆనందాన్ని కలిగించిందని గ్రామ పెద్దలు పేర్కొన్నారు.

# ప్లాస్టిక్ ను వినియోగించిన విక్రయించిన వారికి హెచ్చరించిన మున్సిపల్ కమిషనర్ లక్ష్మీదేవి




**గుంతకల్,జూన్20.అక్షర టైమ్స్:** ప్రతినిధి గుమ్మనూరు హరి గుంతకల్ పట్టణం నందు గల కూరగాయల మార్కెట్ లో పలు దుకాణాలు మరియు కిరణ దుకాణాలు శనివారం ఉదయం తనిఖీ చేసిన మున్సిపల్ కమిషనర్ లక్ష్మీదేవి మాట్లాడుతూ పర్యావరణానికి హానికరమైన ప్లాస్టిక్ ను వినియోగించిన విక్రయించిన అలాగే ప్లాస్టిక్ కవర్లు ఉపయోగిస్తున్న పలు దుకాణాలను యాజమానులకు హెచ్చరించి వారికి జరిమానా విధించారు ఎవరైనా సరే ప్లాస్టిక్ ను కవర్లను వాడకూడదని హెచ్చరించిన మున్సిపల్ కమిషనర్ లక్ష్మీదేవి ఈ కార్యక్రమంలో హెల్త్ ఇన్స్పెక్టర్ కళ్యాణ్ చక్రవర్తి మరియు సానిటరీ ఇన్స్పెక్టర్ భాష సెక్రటరీ అనిల్ కుమార్ మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# అన్నదాత సుఖీభవ ఓ పీఎం కిసాన్ విడత నిధుల నగదు జమ రైతుల సంతోషం వ్యక్తం



**గుంతకల్,జూన్20.అక్షర టైమ్స్:** ప్రతినిధి గుమ్మనూరు హరి గుత్తి పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో నిర్వహించిన అన్నదాత సుఖీభవ ఓ పీఎం కిసాన్ నిధుల జమా కార్యక్రమంలో గుంతకల్ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం , పామిడి ఓ గుత్తి టీడీపీ పార్టీ ఇంచార్జ్ యువనేత గుమ్మనూరు ఈశ్వర్ , టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ పత్తి హిమబిందు ఏపీ కార్మిక శాఖ చైర్మన్ ఓ అనంతపురం టీడీపీ మాజీ అధ్యక్షుడు వెంకట శివుడు యాదవ్ గుత్తి బీజేపీ పార్టీ ప్రెసిడెంట్ నూరులు భాషన్ లి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ పత్తి హిమబిందు మాట్లాడుతూ, రైతుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. అన్నదాత సుఖీభవ మరియు పీఎం కిసాన్ పథకాల ద్వారా రైతుల ఖాతాల్లో నేరుగా నిధులు జమ చేయడం రైతాంగానికి భరోసానిచ్చే చర్య అని పేర్కొన్నారు. అలాగే రైతు బాగుంటే దేశం బాగుంటుంది ప్రజలు అందరం బాగుంటాం అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, వ్యవసాయ శాఖ అధికారులు, రైతులు, కార్యకర్తలు మరియు ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# గౌరవ డాక్టరేట్' అందుకున్న జిల్లా ఎస్సీ,ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు




**రాయదుర్గం,జూన్20.అక్షర టైమ్స్:** సమాజంలో ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ మరియు ఇతర వర్గాల అభ్యున్నతికి, హక్కుల పరిరక్షణకు మరియు ప్రజాసేవలో వారు చేస్తున్న విశిష్ట సేవలను గుర్తించి,యునైటెడ్ నే షన్స్ ఇంటర్నేషనల్ పీస్ కౌన్సిల్ విశ్వవిద్యాలయం వారు బి వెంకట రమణ కు ప్రతిష్టాత్మకమైన 'గౌరవ డాక్టరేట్' ప్రదానం చేసింది.ఈ గౌరవ డాక్టరేట్‌ను 20న ఊటీలో జరిగిన స్నాతకోత్సవంలో కార్యక్రమంలో విశ్వవిద్యాలయ వైస్-ఛాన్సలర్ మరియు ప్రముఖుల చేతుల మీదుగా వారు స్వీకరించారు. "ఈ గౌరవం తన బాధ్యతను మరింత పెంచిందని, భవిష్యత్తులోనూ ఎస్సీ, ఎస్టీల సంక్షేమం కోసం, అణగారిన వర్గాల అభివృద్ధికి తన వంతు కృషిని నిరంతరం కొనసాగిస్తానని"బాబు పేర్కొన్నారు.ఈ అరుదైన గుర్తింపు పట్ల జిల్లాలోని వివిధ ప్రజా సంఘాల నాయకులు, రాజకీయ ప్రముఖులు, మరియు కమిటీ సభ్యు డు హృదయపూర్వక అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు.

# వైసీపీ వీరాభిమానులైతే అక్రమ కేసులు బనాయిస్తారా..

– మీడియా ఎదుట కన్నీటి పర్యంతమైన శ్రీవిద్య



**అనంతపురం,జూన్20.అక్షర టైమ్స్:** సచివాలయం ఉద్యోగిని హారికపై తాను దాడి చేయకపోయినా తాను దాడి చేసినట్లు సచివాలయం ఉద్యోగులు, స్థానిక తెలుగుదేశం పార్టీకి సంబంధించిన నాయకులు మూకుమ్మడిగా ఏకమై తాము వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీకి మద్దతుదారులమన్న కారణంతోనే తమపై కక్ష కట్టి అక్రమ కేసులు బనాయిస్తున్నారని ఏ ఎస్ ఆర్ నగర్ కు చెందిన శ్రీవిద్య ఆరోపించారు. శనివారం నాలుగవ పట్టణ పోలీస్ స్టేషన్ వద్ద ఎస్ఆర్ నగర్ కు చెందిన శ్రీవిద్య తనకు జరిగిన అన్యాయంపై మీడియాతో కన్నీటిపరితమయ్యారు. తాము ముందు నుంచి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి విరాభిమానులమని, కేతిరెడ్డి పెద్దారెడ్డితో తాము అభిమానంతో తీయించుకున్న ఫోటో వాట్సప్ స్టేటస్ లో ఉందన్న మరో కారణంతో తమపై కక్షపూరితంగా అక్రమ కేసు బనాయించేందుకు ప్రయత్నించడమే కాకుండా స్థానికంగా ఉన్న వందలాది మంది తమ పై ముకుమ్మడిగా ఇంటిపై దాడికి ప్రయత్నించారని తనను భౌతికంగా దాడి చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. తనకు చెందిన భూమి సైతం పంచాయతీ అధికారులు ఆక్రమించి రోడ్డు వేశారని తనకు పరిహారం చెల్లించాలంటూ గతంలో కూడా తాము సచివాలయ అధికారులకు విన్నవిచ్చినట్లు తెలిపారు. ఇవన్నీ సంఘటనలు దృష్టిలో ఉంచుకొని 20 రోజులుగా ఇంటికి నీరు అందకుండా నీటి సరఫరా సైతం ఉద్దేశపూర్వకంగా నిలిపివేసినట్లు ఆమె ఆరోపించారు. తాను ఎలాంటి దాడి చేయకపోయినా కేవలం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వీరాభిమానుల వలన ఒకే ఒక కారణంతో తమ కుటుంబం పై ఉద్యోగులు స్థానికంగా ఉన్న కొందరు టిడిపి నాయకులు తనను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆమె తెలిపారు. తనకు న్యాయం జరిగేంత వరకు న్యాయపోరాటం చేస్తానని వెనకంజ వేసే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు.

## స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం







**బుక్కరాయసముద్రం,జూన్20.అక్షర టైమ్స్:** బుక్కరాయ సముద్రం గ్రామ పంచాయతీ యందు స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం లో భాగంగా ఈ నెల థీమ్ ప్లాస్టిక్ ఫ్రీ గవర్నన్స్ మార్కెట్స్ అనే అంశంతో ప్రజలకు అవగాహన కల్పించే దిశగా ఎంపీడీఓ కార్యాలయం నుండి చేపల కాలనీ వరకు ర్యాలీ నిర్వహించి అక్కడ మొక్కలు నాటడం జరిగినది, అలాగే మానవహారం పాటించి స్వర్ణ ఆంధ్ర -స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎంపీపీ దాసరి సునీత మాట్లాడుతూ పర్యావరణం పరిసరాల నిర్వహణ పై ప్రజలకు అవగాహన కల్పిస్తూ ప్లాస్టిక్ వాడకం వలన అనర్థాలు తెలియజేశారు, ప్రజలు అందరూ స్వచ్ఛందంగా ప్లాస్టిక్ వినియోగన్ని క్రమంగా తగ్గించుకుని సాంప్రదాయ క్లాత్, జ్యూట్ మరియు ప్లాస్టిక్ రహిత వస్తువులనే ప్రభుత్వ ప్రైవేట్ వాణిజ్య సముదాయల్లో వాడాలని కోరారు... అలాగే బస్ స్టాండ్ దగ్గర ఏర్పాటు చేసిన గ్రీన్ షాప్ ఎంపీపీ దాసరి సునీత చే ప్రారంభించబడింది. గ్రీన్ షాప్ ద్వారా గ్రామ ప్రజలకు పొడి చెత్త తీసుకోని ప్రతిగా తాజా కూరగాయలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ఎఫ్ఎసి పి . సదాశివా డిప్యూటీ ఎంపీడీఓ ఎస్ జి ఎస్ డబ్ల్యు సుకన్య ఏపీవో సుజాత పంచాయతీ అభివృద్ధి అధికారి టి పెద్ద శ్రీనివాసులు స్థానిక నాయకులు బుల్లె నారాయణ స్వామి స్థానిక నాయకులు, పంచాయతీ సిబ్బంది, సచివాలయం సిబ్బంది మరియు గ్రామ ప్రజలు హాజరు అయ్యారు.

## రైతు కుటుంబానికి రూ.25 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలి: రైతు సంఘం డిమాండ్



**తాడిపత్రి,జూన్20.అక్షర టైమ్స్:** పుట్లూరు మండలం మడుగుపల్లి గ్రామానికి చెందిన రైతు కామిశెట్టి చంద్రమోహన్ ఆత్మహత్య ఘటన బాధాకరమని, రైతుల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలమైందని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు వీటి రామాంజనేయులు విమర్శించారు. పుట్లూరులో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, మృత రైతు కుటుంబానికి రూ.25 లక్షల ఎక్స్‌గ్రేషియా, కుటుంబ సభ్యుడికి ఉద్యోగం, రుణమాఫీ కల్పించాలని డిమాండ్ చేశారు. రైతులకు గిట్టుబాటు ధరలు, పంట నష్టపరిహారం, సబ్సిడీలు అందించి రైతాంగాన్ని ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్సిపి బూత్ ఏజెంట్ల పనితీరుపై సమావేశం



**పామిడి/గార్లదిన్నె,జూన్20.అక్షర టైమ్స్:** శింగనమల నియోజకవర్గంలోని మండలంలో మేజర్ పంచాయతీ అయిన కల్లూరు పంచాయతీలోని 11 మంది బూత్ ఏజెంట్లు మరియ కన్వీనర్లకు పని తీరుపై సమావేశంలో అవగాహన కల్పించారు. రానున్న స్థానిక ఎన్నికల సందర్భంగా నూతనముగా తయారు చేస్తున్న ఓటర్ల జాబితాలో అవకతవకలు ఉంటాయని, వాటి పైన బూతులు ఏజెంట్లు జాగ్రత్తగా ఉండాలన్నారు. తమ తమ వార్డులలో 2002 ఓటర్లు జాబితా ప్రక్రియలో భాగంగా కొత్త ఓటర్ల జాబితాలో 18 ఏళ్ళు నిండిన వారిని నమోదు చేపించాలని మృతి చెందిన వారిని మృతి చెందిన తొలగింప చేయాలని, ప్రతి ఒక్కరూ ఓటరు జాబితాలో తప్పు ఒప్పులను సరిచూసుకోవాలన్నారు. దొంగ ఓట్లకు ప్రమేయం లేకుండా జాగ్రత్త పడాలి అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు విభాగం అధ్యక్షులు నారాయణరెడ్డి, నియోజకవర్గం బూత్ కన్వీనర్ ఓబిరెడ్డి, మండలం వైసిపి కన్వీనర్ ఎల్లారెడ్డి, మండల బూత్ కన్వీనర్ సుంకిరెడ్డి, కల్లూరు పంచాయతీలోని 11 మంది బూట్ ఏజెంట్లు పాల్గొని చర్చించారు.

## ప్లాస్టిక్ రహిత పట్టణంగా తీర్చిదిద్దుదాం



**రాయదుర్గం,జూన్20.అక్షర టైమ్స్:** స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర లో భాగంగా స్థానిక శాసనసభ్యు డు కాలవ శ్రీనివాసులు ఆదేశాల మేరకు మాజీ పురపాలక సంఘ సభ్యులు ప్రస్తుత 28 29 వార్డ్ ఇన్చార్జులు పోరాళ్ళు ధనార్జున, బళ్ళారి జ్యోతి ఆధ్వర్యంలో కార్యక్రమము చేపట్టడం అయినది అక్కడ పరిసర ప్రాంతంలో ప్రజలతో మాట్లాడుతూ కాలువలలో చెత్త వేయరాదని ఎవరి వారు పరిశుభ్రంగా ఉంచుకోవాలని మున్సిపాలిటీ వారు సరఫరా చేసిన మూడు ప్లాస్టిక్ ట బ్బులలో ఒకటి ప్రమాద చెత్త తడి చెత్త పొడి చెత్త వేరు వేరుగా చేసి మునిసిపాలిటీ వారు వచ్చినప్పుడు వారికి అందజేయవలసిందిగా తెలియజేయడమైనది మీరు షాపులకు కొనుగోలు చేసేందుకు వెళ్లినప్పుడు తమ వెంట సంచి తీసుకొని అందులో సామాన్లు తీసుకొని రావలెనని ఎలాంటి ప్లాస్టిక్ కవర్లు వాడరాదని మన పరిసరాల ప్రాంతమును పరిశుభ్రంగా ఉంచుకొని మన ఆరోగ్యాలను కాపాడుకోవాలని ప్రజలకు ప్రతి ఒక్కరికి విజ్ఞప్తి చేయడమైనది మరియు అక్కడ ఉన్న పరిసర ప్రాంత షాపులకు వెళ్లి తమరు ఎలాంటి ప్లాస్టిక్ కవర్లు వాడరాదని తెలియచేయడమైనది షాపు యజమానులు కూడా సానుకూలంగా స్పందించడం జరిగింది. ఈ కార్యక్రమములో సచివాలయ సిబ్బంది అడ్మిన్ అనురాధ షఫీ బాలరాజు హర్ష తదితరులు పాల్గొన్నారు

## స్వర్ణ ఆంధ్ర -స్వచ్ఛ ఆంధ్ర





**శింగనమల,జూన్20.అక్షర టైమ్స్:** స్వర్ణాంధ్ర -స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా సింగనమల మండలం పెరవలి లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ముక్కర హరినాథ్ ఈ కార్యక్రమంలో భాగంగా టెంకాయ చెట్లు నాటారు,అదే విధంగా విద్యార్థులు మొక్కలు నాటారు, పెరవల్లి పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ ప్లాస్టిక్ రహిత పాలన ప్లాస్టిక్ రహిత మార్కెట్లు అనే కార్యక్రమం కింద, విద్యార్థులు ఎవరూ గాని బయట ప్లాస్టిక్ కవర్లలో దొరికే కురుకురేలు అలాంటివి స్కూలు పరిసర ప్రాంతాలకు తెరాదని, జామ పండ్లు అరటి పండ్లు అలాంటివి తినాలని,బయటికి వెళితే సంచులనే తీసుకొని వెళ్లి కావలసిన పదార్థాలు తీసుకురావాలని విద్యార్థి దశ నుంచే మీరు ప్లాస్టిక్ వాడడం తగ్గించాలని తెలియజేశారు, ఈ కార్యక్రమంలో ప్రమీల రాణి సరిత కుమారి శాంతి కుమారి నాగరాజు,శివ మూర్తి,విద్యార్థులు మొక్కలు నాటార

## స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం లో మున్సిపల్ కమిషనర్



**రాయదుర్గం,జూన్20.అక్షర టైమ్స్:** స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ కమిషనర్ దివాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఓబులాచారి రోడ్డు నందు పారిశుద్ధ పనులు చేపట్టడం జరిగినది.మరియు సిబ్బంది చే ప్రతిజ్ఞ చేయించడం జరిగినది తదనంతరం కూరగాయల మార్కెట్ నందు వెళ్లి అక్కడ ఉన్న వ్యాపారస్తులకు ప్లాస్టిక్ కవర్లు ఉపయోగించకుండా క్లాత్ కవర్లు ఉపయోగించాలని అవగాహన కల్పించడం జరిగినది.పై కర్యక్రమములో మున్సిపల్ సిబ్బంది,సచివాలయం సిబ్బంది మెప్మా ఆర్ పి లు పాల్గొన్నారు.జూలై 1 తారీకు నుండి ప్లాస్టిక్ ఉపయోగించిన యెడల అపరదరుసుము విధించబడునని వ్యాపారస్తులకు సూచించడం జరిగినది.కావున రాయదుర్గం పట్టణ ప్రజలకు వ్యాపారస్తులకు తెలపడం ఏమనగా ప్రతి ఒక్కరు ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించి క్లాత్ కవర్లు మాత్రమే వినియోగించి రాయదుర్గం పట్టణాన్ని ప్లాస్టిక్ రహిత పట్టణంగా తీర్చిదిద్దుటకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరడమైనది. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ గాజుల వెంకటేశులు, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ ప్రశాంతి ఏ ఈ నరసింహులు, మున్సిపల్ సానిటరీ ఇన్స్పెక్టర్ రవీంద్ర, జయసింహ తదితరులు పాల్గొన్నారు.

## దానిమ్మ పంట సాగులో మేలైన యాజమాన్య పద్ధతులు మరియు బ్యాక్టీరియా తెగుల నివారణ పై అవగాహన కార్యక్రమలో

- ఉద్యాన అధికారి శైలజ మరియు
- ఉద్యాన ప్రధాన శాస్త్రవేత్త సుబ్రహ్మణ్యం






**బుక్కరాయసముద్రం,జూన్20.అక్షర టైమ్స్:** బుక్కరాయ సముద్రం మండలం పరిధిలోని జంతులూరు రైతు సేవా కేంద్రం నందు మండల ఉద్యాన అధికారి శైలజ మరియు ఉద్యాన ప్రధాన శాస్త్రవేత్త సుబ్రహ్మణ్యం దానిమ్మ పంట సాగులో యాజమాన్యం పద్ధతుల పైన రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. మొక్కల ఎంపికలో భాగంగా దానిమ్మను ప్రవర్తనం ద్వారా మంచి దిగుబడినిచ్చే ఆరోగ్యవంతమైన మొక్కలు గాలి అంట్లు,లేదా టిష్యూ కల్చర్ మొక్కలు మొట్టమొదటగా జైన్, క్యాడీలా కంపెనీ ద్వారా ప్రవర్తనం అవుతాయని తెలిపారు .మంచి దిగుబడి రకము వాతావరణం అనుగుణంగా బగువ రకం వెరైటీ అనుకూలమైనది. ఎరువుల యాజమాన్యం డ్రిప్ ద్వారా పంట పెరిగే దశలో పూత నుండి పిందే ఏర్పడే దశలో 19:19:19బి 1.5 కేజీ, మరియు అమ్మోనియం సల్ఫేట్ ,బి0.5 కేజీ 12:61:00 బి0.5 కేజీ తగిన మోతాదుని పంపించాలి. కాయ సైజు మరియు నాణ్యత పెంచడానికి తప్పనిసరిగా పూత మరియు కాయలను తిన్నింగు చెట్టు వయసు బట్టి చేపట్టాలనీ. మూడవ సంవత్సరాల నుండి ఏడు సంవత్సరాల వరకు 30 బి50 కాయల వరకు ఉంచవచ్చు అని రైతులు కాయ పగలను నివారణ అడగక కాయ ఎదిగే దశలో ఎకరాకు 100 గ్రామాల బోరాను 100 లీటరు లో కలిపి కాయలపై స్ప్రే చేసుకోవాలి దానిమ్మలో ప్రధాన సమస్య అయిన బ్యాక్టీరియా తెగులు మరియు విల్ట్ తెగులకు గాను.బ్యాక్టీరియా తెగులు అంటూ ఉన్న మొక్కల ద్వారా లేదా కొమ్మలు కత్తిరించే కత్తెర ద్వారా వ్యాప్తి చెందుతుందని తెలియజేశారు. తెగులు సోకిన కొమ్మలను కత్తిరించి బోర్డు మిశ్రమాన్ని స్ప్రే చేసుకోవాలని. బోర్డు మిశ్రమం ఎలా ఉపయోగించాలో రైతులకు వివరించడమైనది. ఈ మిశ్రమం, దానిమ్మ లో కాకుండా మామిడి, చీని పంటలలో కూడా ఉపయోగించవచ్చు అని తెలియజేశారు.బ్యాక్టీరియా లక్షణాలు కనిపించిన కాయలను కత్తిరింపజేసి కాల్చివేయాలని అలాగే చెట్టు కొత్త చిగురు తొడిగే సమయంలో 10 లీటర్ నీటికి 2.5 గ్రాము లు స్టెప్టో సైక్లినో ం 25 గ్రాముల కాపర్ ఆక్సి క్లోరైడ్ ,ఐదు మిల్లీమీటర్ల సబ్బు నీరును కలిపి చెట్లపై స్ప్రే చేయాలని .ఇది 15 రోజులకు ఒకసారి ఈ విధంగా చేసుకుంటే బ్యాక్టీరియా తెగులను నివారించవచ్చు.విల్టు తెగుల లక్షణాలు కనిపించినప్పుడు క్లోరోపైరిఫాస్, టిల్టు మందును కలిపి పిచికారి చేయాలని తెలియజేశారు. అలాగే సక్రమమైన నీటిపారుదల ఎరువుల నిర్వహణ మరియు కీటక వ్యాధుల నియంత్రణ ద్వారా అధిక దిగుబడులు పొందవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు మరియు రైతు సేవ సిబ్బంది ఇర్ఫాన్ పాల్గొన్నారు.

## పామిడిలో నేడు నిర్వహిస్తున్న 12వ యోగ దినోత్సవాన్ని జయప్రదం చేయండి: సంధ్య





**పామిడి,జూన్20.అక్షర టైమ్స్:** మండల కేంద్రమైన పామిడి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో నేడు ఆదివారం 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహిస్తున్నామని అందులో అధికారులు అనాధికారులు రాజకీయాలకు అతీతంగా ఉదయం 6 :30 గంటలకు మహిళలు పురుషులు ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేకూర్చాలని యోగ శిక్షణ నిర్వాహకురాలు సంధ్య శనివారం ఒకపత్రిక ప్రకటనలో పేర్కొన్నారు. ఈమె గత నెల 21 తేదీ నుంచి టిసి ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణంలో యోగా శిక్షణ తరగతులు నిర్వహించారు. ఇందులో భాగంగా పోలీసులకు, డాక్టర్లకు, సిబ్బందికి, ఉపాధ్యాయులకు, విద్యార్థులకు, పంచాయతీ సిబ్బంది, వర్కర్లకు,వర్కర్లకు,తదితరులకు వారి వారి కార్యాలయము ఆవరణంలలో నెల రోజులపాటు క్రమం తప్పకుండా యోగా శిక్షణా తరగతులు నిర్వహించి వాటిపై గల ఉపయోగాల గురించి అవగాహన కల్పించారు. రాష్ట్ర మంతటా పది రోజులపాటు యోగాంధ్రాను నిర్వహిస్తే పామిడిలో మాత్రం మాస్టర్ సంధ్య (ఎంఎస్ సి) ఆధ్వర్యంలో నెలరోజుల పాటు మాసయోగాంధ్ర నిర్వహించారు.ఈ సందర్భంగా ఆరోగ్యమే మహాభాగ్యం, మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉన్నదని, అనారోగ్యాలు మటుమాయం కావాలంటే యోగాతోనే సాధ్యమన్నారు. ప్రస్తుత వాతావరణం,ప్రకృతి సహజతత్వం బట్టి ప్రతి మనిషికి యోగ, మరియు ధ్యానం ఎంతో అవసరం అని వీటిని అలవర్చుకొని ప్రతి రోజు గంటసేపు సాధన చేస్తే వృద్ధాప్యంలో కూడా ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపవచ్చన్నారు. కావున ఈ కార్యక్రమంలో మహిళా సంఘాలు ప్రజా సంఘాలు రాజకీయ పార్టీల నాయకులు కార్యకర్తలు సామూహికంగా సహకరించి అందరూ కలసికట్టుగా పాల్గొని విజయవంతం చేయవలసిందిగా ఆమె విజ్ఞప్తి చేశారు.

## ప్రభుత్వ జీవో 975, 673 లను రద్దు చేయాలని డిమాండ్ : సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి, బి మల్లికార్జున

**రాయదుర్గం,జూన్20.అక్షర టైమ్స్:** మున్సిపల్ రంగంలో 14 కీలక విభాగాలను ( వాటర్ సప్లై, స్ట్రీట్ లైటింగ్, పార్కులు, రోడ్లు, వాహనాలు మొదలగు పౌర సేవలు )లను ప్రభుత్వం మరియు ప్రైవేట్ భాగస్వామ్యం( పి పి పీ) పేరుతో ప్రవేశ సంస్థలకు అప్పగిస్తూ మున్సిపల్ ఉద్యోగులు, కార్మికుల ఉద్యోగ భద్రతకు ప్రమాదం మరియు కోటిన్నర మంది పట్టణ ప్రజలపై యూజర్ చార్జీల పేరుతో భారాలు మోపుతూ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన 975, 673 జీవోలను తక్షణమేఉపసంహరించుకోవాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి బి మల్లికార్జున డిమాండ్ చేశారు. శనివారం కార్మికులతో కలిసి ఈ జీవోలకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేస్తూ, ఈ కరపత్రాలను పట్టణ ప్రజలకు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా మల్లికార్జున మాట్లాడుతూ, ఇదే చంద్రబాబు ప్రభుత్వం గత ప్రభుత్వంలో 279 జీవో తీసుకొచ్చి మున్సిపల్ కార్మికులను తీవ్ర ఇబ్బందులకు గురి చేసిందని గుర్తు చేశారు, తిరిగి ఇప్పుడు 975, 673 జీవోలను తీసుకోవచ్చి మున్సిపల్ పట్టణ పలు సేవలను ప్రైవేటు వ్యక్తులకు అప్పగించేలా నిర్ణయం తీసుకోవడాన్ని సిఐటియు తీవ్రంగా వ్యతిరేకిస్తోందని మండిపడ్డారు. ఈ జీవోలు గనుక అమలు అయితే రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి 58,000 మంది మున్సిపల్ కార్మికులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కోవాల్సి వస్తుందని తెలిపారు. ఎన్నికలకు ముందు ఇదే చంద్రబాబు నాయుడు తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే మున్సిపల్ ఔట్సోర్సింగ్ కార్మికులు అందరిని రెగ్యులర్ చేస్తామని హామీ ఇచ్చారని, అయితే ఇచ్చిన హామీని తుంగలో తొక్కి తిరిగి మరలా ఇలాంటి ప్రైవేట్ వ్యక్తులకు పట్టణ పోరు సేవలను అప్పగించే జీవోలను తీసుకురావడం చాలా బాధాకరమని తెలిపారు. ఈ జీవోలు గనుక అమలు అయితే కార్మికులు ప్రైవేట్ కాంట్రాక్టర్లు ముందు కట్టు బానిసలుగా మారే పరిస్థితులు ఏర్పడతాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. మా ప్రభుత్వం కార్మికుల పక్షపాతి అని చెప్పుకునే చంద్రబాబు ప్రభుత్వం మరి ఇలాంటి జీవో లను తీసుకొచ్చి కార్మికులను ఇబ్బందులకు గురి చేయడం దేనికి సంకేతమో కూటమి ప్రభుత్వమే సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. అందుకనే మున్సిపల్ కార్మికులకు నష్టం కలిగించే విధంగా కూటమి ప్రభుత్వం తీసుకొచ్చిన ఈ జీవోలను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 22వ తేదీన



విజయవాడలోని మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ ఇంటి ముట్టడి కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా ఈ జీవోల రద్దుకై మున్సిపల్ కార్మికులు చేసే పోరాటాలలో పట్టణ ప్రజలు కూడా భాగస్వామ్యులు కావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ నాయకులు నాగరాజు, రాము, తిప్పేస్వామి, మల్లేష్, ఆదిలక్ష్మి, వన్నూరమ్మ, సిద్ధ లింగ, మరియు కార్మికులు పాల్గొన్నారు.

## రైతుల ఖాతాలో అన్నదాత సుఖీభవ పి ఎం కిసాన్ తొలి విడత నగదు జమ

- ప్రధాని మోదీ సీఎం చంద్రబాబు వర్చువల్ గా ప్రారంభించిన నిధులు విడుదల కార్యక్రమం
- ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్
- ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ

**బుక్కరాయసముద్రం,జూన్20.అక్షర టైమ్స్:** అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్" పథకం 2026-27 మొదటి విడత ఆర్థిక సహాయం పంపిణీ కార్యక్రమం. దేశ స్థాయిలో వెస్ట్ బెంగాల్ రాష్ట్రం తారకేశ్వర్, హుగ్లీ నుంచి "పీఎం కిసాన్" పథకం కింద నగదు విడుదల చేసే కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ పాల్గొన్నారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పల్నాడు జిల్లా చిలకలూరిపేట నియోజకవర్గంలోని లింగంగుంట్ల గ్రామం నుంచి "అన్నదాత సుఖీభవ" పథకం 2026-27 కింద మొదటి విడత మరియు పీఎం కిసాన్ పథకం కింద 23వ విడత కింద రైతుల బ్యాంకు ఖాతాల్లో నగదు జమ చేసే కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బుక్కరాయసముద్రం మండలం రెడ్డిపల్లిలోని కృషి విజ్ఞాన కేంద్రం (కెవికె)లో "అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్" పథకం 2026-27 కింద మొదటి విడతగా ఆర్థిక సహాయాన్ని రైతు కుటుంబాల ఖాతాలకు జమ చేసే కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, సింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ, ఆర్టీసీ జోనల్ చైర్మన్ పూల నాగరాజు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సీడ్స్ కార్పొరేషన్ చైర్మన్ సుబ్బారెడ్డి, ఎడిసిసి బ్యాంక్ చైర్మన్ ఎం.కేశవరెడ్డి, నాయిబ్రాహ్మణ అభివృద్ధి సంఘం డైరెక్టర్ ఆదినారాయణ, మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ శైలజ, ఎంపిపి సునీత, కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త వసుంధర, రేకులకుంట వ్యవసాయ పరిశోధనా కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త నారాయణస్వామి, శాస్త్రవేత్తలు, రైతులు, టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.





## మండల రైతులకు రూ 3.54 కోట్లు మంజూరు

**గాండ్లపెంట,జూన్20.అక్షర టైమ్స్:** మండల రైతులకు రాష్ట్ర ప్రభుత్వం అన్నదాత సుఖీభవ కేంద్ర ప్రభుత్వం 23వ సీఎం కిసాన్ పథకం కింద రూ 3.54 కోట్లు మంజూరైనట్లు మండల వ్యవసాయ అధికారి షాదాబ్ తెలిపారు అన్నదాత సుఖీభవ మొదటి విడతలో 5269 మంది రైతులకు 2.64 కోట్లు సీఎం కిసాన్ 4518 మంది రైతులకు గాను రూ 0.90 కోట్లు ప్రభుత్వం విడుదల చేసిందని తెలిపారు రైతుల బ్యాంకు ఖాతాలకు జమవుతుందని తెలిపారు

# అంగన్వాడీ కేంద్రాల నిర్వహణ సరిగా లేకపోతే చర్యలు తప్పవు

- ఎమ్మెల్యే పరిటాల సునీత హెచ్చరిక
- కక్కలపల్లి కాలనీలోని 2అంగన్వాడి కేంద్రాల పరిశీలన
- పిల్లలకు స్వయంగా భోజనం వడ్డించి, తినిపించి.. తాను తిన్న ఎమ్మెల్యే సునీత
- క్యాంప్ కార్యాలయంలో ప్రజా దర్బార్ కార్యక్రమం
- ప్రతి సమస్యని సీరియస్ గా తీసుకోవాలన్న ఎమ్మెల్యే సునీత






**అనంతపురం,జూన్20.అక్షర టైమ్స్:** అంగన్వాడీ కేంద్రాల నిర్వహణ సరిగా లేకపోతే చర్యలు తప్పవని.. రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత హెచ్చరించారు. స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా అనంతపురం రూరల్ మండల పరిధిలోని 2అంగన్వాడీ కేంద్రాలను ఆమె పరిశీలించారు. వంటగది, భోజన ఏర్పాట్లు, టాయిలెట్స్, పరిసరాలను పరిశీలించారు. అలాగే విద్యార్థులు ఎంత మంది ఉన్నారు.. ఎంత మంది హాజరవుతున్నారు.. వారికందించే ఆహారం క్రమం తప్పకుండా ఇస్తున్నారా లేదా వంటి అంశాలను కూడా తెలుసుకున్నారు. అంగన్వాడి గ్రాడ్యుయేషన్ డే లో కూడా పాల్గొని.. పిల్లలకు సర్టిఫికెట్లను ప్రదానం చేశారు. అనంతరం పిల్లలకు భోజనాన్ని స్వయంగా వడ్డించి, భోజనం తినిపించారు. అలాగే ఎమ్మెల్యే సునీత కూడా పిల్లలతో పాటు భోజనం చేశారు. అలాగే అంగన్వాడీ కేంద్రంలో ఉన్న సమస్యల గురించి ఆరా తీయగా.. ప్రహరీ గోడ లేక పరిసరాలు అపరిశుభ్రంగా మారాయని ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. ఇక్కడ రెండు అంగన్వాడి కేంద్రాలతో పాటు గ్రామ సచివాలయం, విలేజ్ హెల్త్ క్లినిక్, కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్స్ అన్నీ పక్క పక్కనే నిర్మించడం వలన ఇబ్బంది తలెత్తుతోందన్నది గమనించారు. వెంటనే మండల అధికారులను, ఇంజనీర్లను పిలిపించి ప్రహరీ గోడ నిర్మాణానికి ఎంత నిధులు అవసరం కావచ్చని అడిగారు. దీనికి సుమారు 10లక్షలతో కాంపౌండ్ వాల్ నిర్మించవచ్చని అధికారులు తెలిపారు. వెంటనే కాంపౌండ్ వాల్ నిర్మించాలని ఎమ్మెల్యే సునీత ఆదేశించారు. ప్రభుత్వం గర్భిణీలు, బాలింతలు, చిన్నపిల్లలకు ఆరోగ్యం, వారికి పౌష్టికాహారం అందించాలన్న ఉద్దేశ్యంతో ఎంతో ఖర్చు చేస్తోందన్నారు. ఇలాంటి సమయంలో అంగన్వాడీ కేంద్రాల నిర్వహణ సరిగా ఉండాలన్నారు. ఎక్కడైనా ఒక తప్పు చేసినా..ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తుందని.. ఇలాంటి వాటిని సహించబోమన్నారు. ప్రతి సమస్యను సీరియస్ గా తీసుకోవాలి ప్రజల నుంచి వచ్చే ప్రతి సమస్యను అధికారులు సీరియస్ గా తీసుకుని పరిష్కరించాలని ఎమ్మెల్యే పరిటాల సునీత సూచించారు. అనంతపురంలోని తన క్యాంప్ కార్యాలయంలో ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలను ఎమ్మెల్యే సునీతతో చెప్పుకుని అర్జీలు ఇచ్చారు. వారి సమస్యలను ఓపిగ్గా వింటూ.. కొన్నింటికి అక్కడికక్కడే పరిష్కారం చూపించారు. ఇందులో ప్రధానంగా భూ సమస్యలు, పింఛన్లు, వ్యవసాయ పరికరాలు కావాలని, ఉద్యోగాలు, పాఠశాలల్లో అడ్మిషన్ల కోసం అర్జీలు ఇచ్చారు. ప్రజలు ఇచ్చిన అర్జీలను సీరియస్ గా తీసుకుని వాటిని నిర్దేశిత సమయంలో పరిష్కరించేలా సంబంధిత అధికారులు చొరవ తీసుకోవాలన్నారు. సాధ్యమయ్యే సమస్యలకు వెంటనే పరిష్కారం చూపాలన్నారు. అలాగే పదే పదే ప్రజలను కార్యాలయాల చుట్టూ తిప్పించుకోవద్దని ఎమ్మెల్యే సునీత సూచించారు.

## అంగన్వాడీలో భువనేశ్వరమ్మ జన్మదిన వేడుకలు

- త్వరలో కొత్త అంగన్వాడీ కేంద్రాలను నిర్మిస్తాం
- అంగన్వాడీ కేంద్రం పరిశీలన సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి



**అనంతపురం,జూన్20.అక్షర టైమ్స్:** అనంతపురం నగరంలో అద్దె భవనాల్లో ఉన్న అంగన్వాడీ కేంద్రాలకు త్వరలోనే నూతన భవనాలు నిర్మిస్తామని అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు నగరంలోని 50వ డివిజన్ లోని అరుణోదయ కాలనీలో ఉన్న అంగన్వాడీ కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీలు చేశారు. కేంద్రంలో ముందుగా విద్యార్థుల హాజరు శాతం, ఆహారం, పిల్లలకు, గర్భిణీలకు అందించే ఆహార పదార్థాలను పరిశీలించారు. కిచెన్, టాయిలెట్స్ శుభ్రంగా ఉన్నాయా లేదా అన్నది చూశారు. సిబ్బంది పనితీరు, అంగన్వాడీ కేంద్రంలోని ఉన్న పరిస్థితులపై ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. కొన్నిలోపాలను సరిచేసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. అనంతరం అంగన్వాడీ కేంద్రంలో ముఖ్యమంత్రి సతీమణి నారా భువనేశ్వరమ్మ జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఎమ్మెల్యే దగ్గుపాటి కేక్ కట్ చేసి పిల్లలకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక ముఖ్యమంత్రి కూతురుగా, మరో ముఖ్యమంత్రి సతీమణిగానే కాకుండా భువనేశ్వరమ్మ తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారన్నారు. హెరిటేజ్ సంస్థను సమర్థవంతంగా నిర్వహించడంతో పాటు ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా ఎంతో మందిని ఆదుకుంటున్నారన్నారు. అలాగే రాష్ట్రానికి ఒక భవిష్యత్ నాయకుడిని అందించిన ఇల్లాలుగా ఆమెను ప్రజలు గుర్తుపెట్టుకుంటారన్నారు. గడిచిన సార్వత్రిక ఎన్నికల్లో ఆమె పార్టీకి కూడా ఎన్నో సేవలందించారన్నారు. మరోవైపు అంగన్వాడీ కేంద్రాల నిర్వహణ బాగుందని.. అయితే కొన్ని చోట్ల సౌకర్యాలు లేకపోవడం, అద్దె భవనాల్లో కేంద్రాలు ఉన్నాయన్నారు. వీటిన్నింటినీ త్వరలోనే మార్చి వేస్తామని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు.

## ప్రజలు సహకరించాలి.. అప్పుడే స్వచ్ఛ అనంత సాధ్యం

- స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో ఎమ్మెల్యే దగ్గుపాటి సూచన
- కొవ్వూరు నగర్ లో స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమం
- చీపురు పట్టి రోడ్లు చెత్త ఊడ్చిన ఎమ్మెల్యే దగ్గుపాటి, కమిషనర్
- గత ఐదేళ్ల వైసీపీ నిర్లక్ష్యంతో డ్రైనేజీలు అధ్వాన్నంగా మారాయన్న ఎమ్మెల్యే





**అనంతపురం,జూన్20.అక్షర టైమ్స్:** ప్రజలు సహకరించకుండా నగరంలో పరిస్థితులు మారే అవకాశం లేదని.. అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా ఆయన కొవ్వూరు నగర్ లో పర్యటించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ జస్వంత్ కుమార్, అధికారులు, టీడీపీ నేతలు, ప్రజలు పాల్గొన్నారు. అధికారులతో కలిసి ఎమ్మెల్యే రోడ్లపై చెత్త ఊడ్చారు. పరిసరాల పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రతి ఇంటికీ పరిశుభ్రతపై పోస్టర్లు అతికిస్తూ ముందుకు సాగారు. స్వచ్ఛ అనంత కోసం కట్టుబడి ఉంటామని ప్రజల చేత ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం కాలనీల్లో తిరుగుతూ డ్రైనేజీలు, రోడ్లు పరిశీలించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ నగరంలో పారిశుద్ధ్యాన్ని మెరుగుపరిచేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రతి రోజు ఇంటింటా చెత్త సేకరణ జరుగుతోందన్నారు. అయితే ప్రజలు ఇంకా రోడ్లపై చెత్త వేయడం, ప్లాస్టిక్ వస్తువులు డ్రైనేజీల్లో వేయడం వలన నీరు ముందుకు కదలడం లేదన్నారు. అందుకే చిన్నపాటి వర్షానికే రోడ్లపై నీరు చేరుతోందన్నారు. నగరంలో రోజు రోజుకీ జనాభా పెరుగుతోందని. జనశక్తి నగర్ తో పాటు పలు ప్రాంతాల్లో 30ఏళ్ల సమస్యకు పరిష్కారం చూపిస్తున్నామన్నారు. వంకలు, కాల్వల పై ఆక్రమణలు తొలగించి శాశ్వత పరిష్కారం చూపిస్తున్నామన్నారు. ఇప్పటికే నగరంలో రోడ్లు, డ్రైన్లు, మౌళిక వసతుల కోసం 180కోట్లు ఖర్చు చేశామని.. ఎమ్మెల్యే దగ్గుపాటి తెలిపారు. మరోవైపు కమిషనర్ జస్వంత్ కుమార్ మాట్లాడుతూ నగరంలో పారిశుద్ధ్యం విషయంలో ఎమ్మెల్యే ప్రత్యేకంగా దృష్టి సారించారన్నారు. ప్రతి రోజు ఆయన పర్యవేక్షణ చేస్తున్నారన్నారు. నగర పాలక సిబ్బంది డోర్ టూ డోర్ చెత్త సేకరిస్తున్నారని.. మున్సిపాల్టీలో ఉన్న వాహనాలు కాకుండా ప్రైవేటు వాహనాలు అద్దెకు తీసుకున్నామన్నారు. 25మంది సిబ్బందిని అదనంగా తీసుకుని పని చేస్తున్నట్టు వెల్లడించారు. కానీ ప్రజల సహకారం లేకుంటే ఎన్ని చేసినా వృథానే అవుతుందన్నారు. చెత్త సేకరించే వాహనాలు వచ్చినప్పుడు చెత్త ఇవ్వడమే ప్రజలు చేయాల్సిన పని అని.. ఒక రోజు మిస్ అయినా మరుసటి రోజు ఆ చెత్తను ఇవ్వొచ్చన్నారు. నగరంలో అన్ని సమస్యలు పరిష్కరించుకుంటూ ముందుకెళ్తున్నామని..గతం కంటే పరిస్థితులు మెరుగుపడ్డాయని కమిషనర్ అన్నారు.

# విజయోత్సవ కాదు.. నయవంచన సభ

- చివరకు కలెక్టర్‌ను టీడీపీ కార్యకర్తలా మార్చేశారు..!
- వైఎస్ జగన్ అమలు చేసిన పథకాలన్నీ రద్దు చేసిన చంద్రబాబు
- ప్రజలకిచ్చిన హామీల అమలులో కూటమి ప్రభుత్వం వైఫల్యం
- నిరుద్యోగ భృతి ఏదీ? ఆడబిడ్డ నిధి ఎక్కడ?
- రెండేళ్లలో ఒక్క కొత్త పింఛన్ ఇవ్వకపోగా.. 6 లక్షల పింఛన్లు కోత
- రైతాంగానికి ఇన్‌పుట్ సబ్సిడీ, ఇన్సూరెన్స్ ఏదీ?
- ఇసుక, మట్టి, మద్యం దందా చేస్తున్నందుకు విజయోత్సవ సభలా?
- గాడితప్పిన లా అండ్ ఆర్డర్.. టీడీపీ కార్యాలయాలుగా పోలీస్‌స్టేషన్లు
- రాజధాని పేరుతో అమరావతిలో ఆర్గనైజ్డ్‌గా చంద్రబాబు అవినీతి
- నిజంగా 12 పంపులతో నీళ్లు లిఫ్ట్ చేస్తే 51 టీఎంసీలకు 240 రోజులా?
- హంద్రీనీవా తొలి దశ వెడల్పు లేదు.. రెండో దశ లైనింగ్‌లో అవినీతి
- వైఎస్ జగన్ ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేస్తే.. ప్రైవేటుపరం చేసేందుకు చంద్రబాబు కుట్రలు
- డైవర్షన్ పాలిటిక్స్‌లో భాగమే కారుమూరు సునీల్ అక్రమ అరెస్ట్
- డీఎస్సీ నియామకాలపై సీబీఐ దర్యాప్తుతోనే వాస్తవాలు వెలుగులోకి
- మేం ఒకే నోటిఫికేషన్‌తో 1.30 లక్షల సచివాలయ ఉద్యోగాలు భర్తీ చేశాం
- వైఎస్ఆర్‌సీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి



**అనంతపురం,జూన్20.అక్షర టైమ్స్:** "ఎన్నికలకు ముందు కూటమిగా ఏర్పడిన టీడీపీ, బీజేపీ, జనసేన పార్టీలు సూపర్ సిక్స్‌తో పాటు 143 హామీలు ఇచ్చాయి. అధికారంలోకి వచ్చాక హామీల అమలులో విఫలం అయ్యారు. ప్రభుత్వం రెండేళ్ల పాలన పూర్తి చేసుకున్న నేపథ్యంలో అనంతపురంలో విజయోత్సవం పేరుతో సభ నిర్వహించారు. అది విజయోత్సవ సభ కాదు.. నయవంచన సభ" అని వైఎస్ఆర్‌సీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి వ్యాఖ్యానించారు. ప్రభుత్వం తరఫున కూటమి పార్టీ కార్యకర్తలతో నిర్వహించిన సభలో చివరకు జిల్లా కలెక్టర్‌ను కూడా టీడీపీ కార్యకర్తగా మార్చేశారని అన్నారు. శనివారం వైసీపీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కూటమి రెండేళ్ల పాలనా వైఫల్యాలను ఆయన వివరించారు. వైఎస్ జగన్ సీఎంగా ఉన్న సమయంలో రాష్ట్రంలో 66 లక్షల మంది పింఛన్ అందుకునే వారని గుర్తు చేశారు. రెండేళ్లుగా ఒక్క కొత్త పింఛన్ ఇవ్వకపోగా ఏకంగా 6 లక్షల పింఛన్లు తొలగించినందుకు విజయోత్సవ సభ నిర్వహించారా? అని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఎక్కడ చూసినా మట్టి మాఫియా, ఇసుక మాఫియా, లిక్కర్ మాఫియా రాజ్యమేలుతోందని, అందుకోసమే కూటమి నేతలు విజయోత్సవ సభ నిర్వహించారా? అని ఎద్దేవా చేశారు. సూపర్ సిక్స్ హామీల్లో పేర్కొన్న నిరుద్యోగులకు ప్రతి నెలా రూ.3 వేల భృతి ఎక్కడ? ఆడబిడ్డ నిధి కింద మహిళలకు ప్రతి నెలా ఇస్తామన్న రూ.1500 ఏదీ? అని నిలదీశారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి హయాంలో రైతులకు పెట్టుబడి సాయంగా రైతు భరోసా కింద ఏటా రూ.13500 అందించామన్నారు. కూటమి ప్రభుత్వం ఈ పథకాన్ని అన్నదాత సుఖీభవగా మార్చిందని చెప్పారు. ఎన్నికల సమయంలో కేంద్రంతో సంబంధం లేకుండా ఏటా రూ.20 వేలు ఇస్తామని చెప్పి.. అధికారంలోకి వచ్చాక కేంద్రంతో ముడిపెట్టారని.. పైగా తొలి ఏడాది ఒక్క రైతుకు కూడా అన్నదాత సుఖీభవ అందించలేదని చెప్పారు. రెండో ఏడాదిలో లబ్ధిదారుల్లో కోత పెట్టారని మండిపడ్డారు. వైఎస్ జగన్ అందిస్తున్న సంక్షేమ పథకాలను కొనసాగిస్తూనే కొత్త పథకాలు ఇస్తామని చెప్పిన చంద్రబాబు.. రెండేళ్ల కాలంలో ఉన్న పథకాలను కూడా తొలగించారని అన్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో పనులు జరగాలంటే డబ్బులిచ్చుకునే పరిస్థితి వచ్చిందన్నారు. పోలీస్‌స్టేషన్లు టీడీపీ కార్యాలయాలుగా మారిపోయాయని విమర్శించారు. రాజధాని పేరుతో అమరావతిలో ఆర్గనైజ్డ్‌గా అవినీతి జరుగుతోందని ఆరోపించారు. వెనుకబడిన రాయలసీమకు కూటమి పాలనలో ప్రత్యేక నిధులేవీ రాలేదన్నారు. హంద్రీనీవాకు సంబంధించి వైఎస్ జగన్ హయాంలో ఆరు పంపులు నడుస్తుంటే ఇప్పుడు 12 పంపులు ఆడించి 51 టీఎంసీలు తీసుకొచ్చామని విజయోత్సవ సభలో చెప్పడాన్ని అనంత ఆక్షేపించారు. నిజంగా 12 పంపులు ఆడితే 51 టీఎంసీలు రావడానికి 240 రోజులు పడుతుందా? అని సూటిగా ప్రశ్నించారు. హంద్రీనీవా తొలి దశ కాలువ వెడల్పు అనుకున్న స్థాయిలో చేయలేదని, రెండో దశ లైనింగ్ పనుల్లో అవినీతి కారణంగా నాణ్యత లేకుండాపోయిందన్నారు. విజయోత్సవ సభ కూటమి నేతల ఆత్మస్తుతికే పరిమితం అయ్యిందని చెప్పారు. ప్రభుత్వ ఉద్యోగులను కూడా కూటమి ప్రభుత్వం మోసం చేసిందన్నారు. డీఏలు పెండింగ్‌లో ఉన్నాయని, పీఆర్సీ ఇవ్వలేదన్నారు. వైఎస్ జగన్ అధికారంలో ఉన్న సమయంలో ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేస్తే.. చంద్రబాబు మాత్రం ఎలక్ట్రిక్ బస్సుల పేరుతో ఆర్టీసీని ప్రైవేట్‌పరం చేస్తున్నారని మండిపడ్డారు. ఇందులో భాగంగానే ఆర్టీసీకి చెందిన విలువైన ఆస్తులనూ అమ్మకానికి పెడుతున్నారని విమర్శించారు. డైవర్షన్ పాలిటిక్స్‌లో భాగమే కారుమూరి సునీల్ అరెస్ట్ డైవర్షన్ పాటిటిక్స్‌లో భాగంగానే మాజీ మంత్రి కారుమూరి నాగేశ్వరరావు కుమారుడు కారుమూరి సునీల్‌ను అక్రమంగా అరెస్ట్ చేశారని అనంత వెంకటరామిరెడ్డి అన్నారు. డీఎస్సీ కుంభకోణం, విజయవాడలో సాయికృష్ణ లాకప్ డెత్, క్రాంతికుమార్ ఆత్మహత్య ఘటనలను డైవర్ట్ చేయడానికి ప్రభుత్వం సునీల్‌ను అరెస్ట్ చేసిందన్నారు. ఈ అరెస్ట్‌ను ఖండిస్తున్నామని తెలిపారు. కూటమి పాలనలో రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ గాడితప్పిందన్నారు. ఒకే నోటిఫికేషన్.. 1.30 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు కూటమి ప్రభుత్వంలో డీఎస్సీ నియామకాలను అక్రమాలకు నిలయంగా మార్చారని అనంత వెంకటరామిరెడ్డి ఆరోపించారు. వైఎస్ జగన్ సీఎంగా ఉన్న సమయంలో ఒకే నోటిఫికేషన్‌తో సచివాలయాల్లో 1.30 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేశామని, ఎక్కడా ఒక్క ఆరోపణ రాలేదన్నారు. కానీ 16 వేల పోస్టులతో చేపట్టిన డీఎస్సీలో అవకతవకలు జరిగాయన్నారు. మెరిట్ లిస్ట్ ఎందుకు ప్రకటించలేదని ప్రశ్నించారు. డీఎస్సీ నియామకాలపై సీబీఐ దర్యాప్తు చేయించాలని డిమాండ్ చేశారు. వాస్తవానికి వైఎస్ జగన్ హయాంలోనే 6 వేల పోస్టులతో డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చామని, కానీ టీడీపీ నాయకులు న్యాయస్థానాలకు వెళ్లి అడ్డంకులు సృష్టించారన్నారు. ఈ ఏడాది విద్యా సంవత్సరం ప్రారంభమైనా విద్యార్థులకు విద్యాకానుక కిట్లు అందించలేని పరిస్థితిలో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఉన్నారని విమర్శించారు.

### జిల్లా రైతాంగానికి మీరేం చేశారు?


అనంతపురం జిల్లా రైతాంగానికి కూటమి ప్రభుత్వంలో జరిగిన మంచి ఏంటని అనంత వెంకటరామిరెడ్డి ప్రశ్నించారు. చివరకు విత్తనాలు, ఎరువులు కూడా అందించలేని పరిస్థితి ఉందన్నారు. రెండేళ్లుగా ఇన్‌పుట్ సబ్సిడీ, ఇన్సూరెన్స్ ఇవ్వలేకపోయారన్నారు. గత ఏడాది జిల్లాలో ఎరువులు పక్కదారి పట్టాయని..దీనిపై విచారణ చేయించినా నివేదిక ఎందుకు బయట పెట్టలేదన్నారు. చివరకు కలెక్టర్ కూడా బదిలీపై వెళ్లిపోయారని తెలిపారు. ఈ ఖరీఫ్ సీజన్‌లో 'యాప్' కష్టాలు ఎదురవుతున్నాయని, చాలా మంది రైతులకు యాప్ ఎలా వినియోగించాలో కూడా తెలియదన్నారు. రైతులు ఇబ్బందుల్లో ఉన్నా పట్టించుకునే వాళ్లు లేరని విమర్శించారు.

### చంద్రబాబు, లోకేష్‌ను జయరాం ఏమన్నారో తెలీదా?

వైసీపీ వెన్నుపోటు పార్టీ అంటూ గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం చేసిన వ్యాఖ్యలపై మీడియా ప్రశ్నించగా.. ఐదేళ్ల పాటు అధికారంలో ఉండి మంత్రిగా పని చేసి చివరకు పార్టీ మారిన జయరామే వైసీపీకి వెన్నుపోటు పొడిచి వెళ్లిపోయారన్నారు. గతంలో చంద్రబాబు, నారా లోకేష్‌లను ఉద్దేశించి గుమ్మనూరు జయరాం ఎలాంటి వ్యాఖ్యలు చేశారో అందరికీ తెలుసని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఎమ్మెల్యేల ఆధ్వర్యంలో లిక్కర్ దందా జరుగుతోందని, విచ్చలవిడిగా బెల్ట్‌షాపులు ఏర్పాటయ్యాయని తెలిపారు. అన్ని వర్గాల ప్రజలను మోసం చేసి విజయోత్సవ సభ పెట్టుకోవడం హాస్యాస్పదని వ్యాఖ్యానించారు. సమావేశంలో వైసీపీ యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు సాకే చంద్రశేఖర్, ట్రేడ్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు ఓబిరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆలమూరు శ్రీనివాసరెడ్డి, వైసీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి వెన్నం శివారెడ్డి, సాంస్కృతిక విభాగం నగర అధ్యక్షుడు కేశవరెడ్డి, యువజన విభాగం నగర ప్రధాన కార్యదర్శి మసూద్, సోషల్ మీడియా జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ స్కూళ్లలో పుస్తకాలు,యూనిఫాంల విక్రయాలపై ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి, శేషం మహేంద్ర ఆగ్రహం

- విద్యార్థుల తల్లిదండ్రులపై అదనపు భారం మోపొద్దు- ఏఐఎస్ఎఫ్ డిమాండ్




**కదిరి,జూన్20.అక్షర టైమ్స్:** ప్రైవేట్ విద్యాసంస్థల్లో పుస్తకాలు, యూనిఫాంలు, షూల విక్రయాల పేరుతో విద్యార్థుల తల్లిదండ్రులపై పడుతున్న అదనపు ఆర్థిక భారాన్ని తగ్గించాలని ఏఐఎస్ఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఒడిసి మండల విద్యాశాఖ అధికారికి ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి శేషం మహేంద్ర మాట్లాడుతూ ఒడిసి మండలంలోని కొన్ని ప్రైవేట్ పాఠశాలలు ప్రభుత్వ నిబంధనలను పట్టించుకోకుండా పాఠశాల ప్రాంగణాల్లోనే పుస్తకాలు, యూనిఫాంలు, షూల విక్రయాలు నిర్వహిస్తున్నాయని ఆరోపించారు. విద్యార్థులకు అవసరమైన సామగ్రిని తమ వద్దనే కొనుగోలు చేయాలని తల్లిదండ్రులపై ఒత్తిడి తీసుకురావడం సరికాదన్నారు. తల్లిదండ్రులకు తమకు అనుకూలమైన దుకాణాల్లో నాణ్యమైన పుస్తకాలు, యూనిఫాంలు, షూలను తక్కువ ధరలకు కొనుగోలు చేసుకునే స్వేచ్ఛ కల్పించాలని కోరారు. విద్య పేరుతో వ్యాపార ధోరణులకు తావివ్వకుండా విద్యాశాఖ అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న ప్రైవేట్ విద్యాసంస్థలపై వెంటనే విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అధికారులు స్పందించని పక్షంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఆయా విద్యాసంస్థల ఎదుట ప్రత్యక్ష ఆందోళన కార్యక్రమాలు చేపడతామని శేషం మహేంద్ర హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు కిషోర్, భగవాన్, అభిషేక్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ రహిత నల్లచెరువు లక్ష్యంగా చర్యలు

- స్వర్ణాంధ్ర--స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా గ్రామ పంచాయతీ నోటీసులు జారీ





**నల్లచెరువు,జూన్20.అక్షర టైమ్స్:** పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలనే లక్ష్యంతో నల్లచెరువు గ్రామ పంచాయతీ కీలక చర్యలు చేపట్టింది. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వర్ణాంధ్ర--స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా శుక్రవారం నల్లచెరువు బస్టాండ్ పరిసర ప్రాంతాల్లో "ప్లాస్టిక్ రహిత పాలన--వాణిజ్య కార్యక్రమం (ప్లాస్టిక్ ఫ్రీ గవర్నన్స్ అండ్ మార్కెట్స్ )" అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని కిరాణా షాపులు , హోటళ్లు, కూరగాయల వ్యాపారులు, ఇతర వ్యాపార సంస్థలకు గ్రామ పంచాయతీ అధికారులు నోటీసులు జారీ చేశారు. ఇకపై సింగిల్ యూజ్ ప్లాస్టిక్ కవర్ల వినియోగం పూర్తిగా నిషేధం అని, నిబంధనలు ఉల్లంఘించి ప్లాస్టిక్ వినియోగిస్తే అపరాధ రుసుము విధిస్తామని హెచ్చరించారు. బస్టాండ్ పరిసరాలు, వీధులు, రోడ్లపై ప్లాస్టిక్ వ్యర్థాలు వేయకుండా ప్రజలు, వ్యాపారులు సహకరించాలని అధికారులు సూచించారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం ద్వారా పరిశుభ్రమైన గ్రామంగా నల్లచెరువును తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ అశోక్ కుమార్ రెడ్డితో పాటు డీడీవో శ్రీ వెంకటరత్నం, ఎంఈఓ తిరుపాల్ నాయక్, ఇరిగేషన్ ఏఈ అదెమ్మ, డిప్యూటీ ఎంపీడీఓ బాబూరావు, ఏపీఓ మంజునాథ్, ఈసీ రమేష్, పంచాయతీ అభివృద్ధి అధికారి నరేష్, పంచాయతీ సిబ్బంది, శానిటేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ప్లాస్టిక్‌కు స్వస్తి.. పరిశుభ్రమైన నల్లచెరువుకు నాంది అనే లక్ష్యంతో గ్రామ పంచాయతీ చేపట్టిన చర్యలకు ప్రజల నుంచి సహకారం అవసరమని అధికారులు తెలిపారు.

# ముదిగుబ్బలో అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ తొలి విడత నిధుల పంపిణీ కార్యక్రమం

- రైతుల సంక్షేమానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కట్టుబడి ఉన్నాయని ఎంపీపీ గొడ్డుమర్రి ఆదినారాయణ యాదవ్ వ్యాఖ్య





**ముదిగుబ్బ,జూన్20.అక్షర టైమ్స్:** శ్రీ సత్యసాయి జిల్లా, ముదిగుబ్బ మండలంలో నిర్వహించిన "అన్నదాత సుఖీభవ -- పీఎం కిసాన్ 2026-27 మొదటి విడత నిధుల పంపిణీ కార్యక్రమం"లో ముదిగుబ్బ మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు (ఎంపీపీ) గొడ్డుమర్రి ఆది నారాయణ యాదవ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతు సోదరులకు కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న సంక్షేమ పథకాల ప్రయోజనాలను వివరించారు. రైతుల ఆర్థికాభివృద్ధి, వ్యవసాయ రంగ బలోపేతం లక్ష్యంగా ప్రభుత్వం అమలు చేస్తున్న అన్నదాత సుఖీభవ -- పీఎం కిసాన్ పథకం ద్వారా రైతులకు ఆర్థిక భరోసా కలుగుతుందని తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కి , ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , అలాగే రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి మరియు ధర్మవరం ఎమ్మెల్యే శ్రీ సత్యకుమార్ యాదవ్ కి ముదిగుబ్బ మండల రైతుల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎంపీపీ గొడ్డుమర్రి ఆదినారాయణ , బీజేపీ రామకృష్ణ ,చౌదరి బాబు, వై చంద్రమోహన బిజెపి ఓబీసీ మోర్చా మండల అధ్యక్షుడు కోట్ల బాబి, ప్రజాప్రతినిధులు, అధికారులు యం ఆర్ ఓ మహేస్వర్ రెడ్డి ఎంపీడీఓ హాజీవలి ధర్మవరం ఏ డి ఏ లక్ష్మణ్ నాయక్ ముదిగుబ్బ యం ఏ ఓ రవీంద్ర , ధర్మవరం యం ఏ ఓ ముస్తఫా యం పి ఈ ఓ నాగరాజు రైతులు మరియు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

